క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేస్తున్నందున ఈనెల 13న హనుమకొండలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డివిజన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. కలెక్టరేట్, న్యూ శాయంపేట సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 7.30గంటల నుంచి 9.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రేపు బుర్ర రాములు యాదిసభ



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం ప్రొఫెసర్, మానవ హక్కుల నేత దివంగత బుర్ర రాములు వర్ధంతి యాదిసభను ఈనెల 14న యూనివర్సిటీలో నిర్వహించబోతున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) కేయూ కార్యదర్శి కామగోని శ్రావణ్ కోరారు. కాకతీయ యూనివర్సిటీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుర్ర రాములు తన తుది శ్వాసవరకు బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు. కాగా, యాదిసభకు బుర్ర రాములు సోదరుడు, ఎన్‌సీఈఆర్‌టీఈ అధ్యాపకుడు బుర్ర రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. సమావేశంలో పీడీఎస్‌యూ వరంగల్ నగర అధ్యక్షుడు రంజిత్, బాధ్యులు సందీప్, రాజు, వంశీ, ముఖేష్ పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్ నిర్వహించాలని వినతి



రామన్నపేట: ఉగ్రవాద మూలాలను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల కోసం వరంగల్ నగరంలో కార్డన్ సెర్చ్ నిర్వహించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు ఏసీపీ బోనాల కిషన్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేత కుసుమ సతీష్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇటీవల ఉగ్రవాదుల ఏరివేత హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, మల్లేశ్, నాయకులు రత్నం సతీష్‌షా, బాకం హరిశంకర్, రచినేష్, ప్రసాద్, మైదం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని యాప్‌లతో జాగ్రత్త

కాజీపేట: గుర్తింపు లేని యాప్‌ల వలలో చిక్కుకోవద్దని కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నానాటికి సైబర్ నేరగాళ్లు నూతన తరహాలో మోసాలకు పాల్పడుతున్న విషయాలను ప్రజలు గమనించాలని చెప్పారు. కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేయడానికి కొత్త యాప్‌లను తయారు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే నేరుగా పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

రైతు సంక్షేమమే ధ్యేయం



ఖిలా వరంగల్: రైతు సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఖిలా వరంగల్ మండల పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్, స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. వరంగల్ 17వ డివిజన్ వసంతాపూర్ గ్రామంలో వ్యవసాయశాఖ, ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో దామోదర్, కుమార్, పోచన స్వామి, యాదగిరి, సురేష్, జగదీశ్వర్‌రావు, మహేందర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో డాక్టర్ రామకృష్ణ దంపతులకు సన్మానం



హన్మకొండ చౌరస్తా: కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో భాగంగా కుడిచి నియోజకవర్గానికి ఏఐసీసీ నియమించిన అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ – షాలిని దంపతులను అక్కడి నాయకులు శుక్రవారం సన్మానించారు. నియోజకవర్గ ప్రచారంలో ఎంతో తోడ్పాటునిస్తూ అంకిత భావంతో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రయోజనాలను చేరవేయడంలో రామకృష్ణ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కుడిచి నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వేగేట్ ముద్దు.. అండర్‌పాస్ వద్దు

- ఫ్లైఓవర్ నిర్మించాలని న్యూశాయంపేట రైతుల నిరసన

కాజీపేట అర్బన్: న్యూశాయంపేటలో ఉన్న రైల్వే గేట్‌ను మూసివేయవద్దని, అండర్‌పాస్ నిర్మించొద్దని స్థానికులు రైతులు డిమాండ్ చేశారు. రైల్వే గేట్ అవతల ఉన్న తమ పంటపొలాలకు వెళ్లడానికి ఫ్లైఓవర్ నిర్మించాలని కోరారు. ఈమేరకు రైల్వే గేట్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. న్యూశాయంపేట రైల్వే గేట్‌ను శాశ్వతంగా మూసివేసి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలనే ప్రతిపాదనల్లో భాగంగా రైల్వేగేట్‌ను కేంద్ర ప్రభుత్వ, ఇండియన్ రైల్వేస్ అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ న్యూశాయంపేటకు చెందిన సుమారు 600 మంది రైతులకు చెందిన సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూమి రైల్వే గేట్ అవతల ఉందని తెలిపారు. ఈక్రమంలో రైల్వే గేట్‌ను శాశ్వతంగా మూసివేస్తే సాగుకు ఇబ్బందులు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజుకు అందజేశారు.



కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు



ఎడ్ల బండిపై పొలానికి వెళ్తున్న రైతు

ఏవీవీ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి

రామన్నపేట: ఏవీవీ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తానని శాసన మండలి ఉపాధ్యక్షుడు బండా ప్రకాశ్ అన్నారు. ఏవీవీ యాజమాన్య పూర్వ విద్యార్థి, సంఘం, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధర్యంలో బండా ప్రకాశ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి చందా కాంతయ్య స్థాపించిన ఏవీవీ, సీకేఎం విద్యాసంస్థలు ఎంతగానో దోహదపడుతున్నాయని కొనియాడారు. ప్లాటినం జూబ్లీని పురస్కరించుకుని ఏవీవీలో నిర్మిస్తున్న రోహిణి బ్లాక్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏవీవీ సంఘం లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ, పూర్వ విద్యార్థి వేదప్రకాశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు, వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. ఈమేరకు ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాశ్‌ను హనుమకొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా చాంబర్ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను కూడా పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో చాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాష్, సంయుక్త కార్యదర్శి చాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, చిల్లీస్ సెక్షన్ కార్యదర్శి లోలకపురి సురేందర్, కోల్డ్ స్టోరేజ్ సెక్షన్ కార్యదర్శి గోనె సుదర్శన్‌రెడ్డి, ప్రతినిధి పూనాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ బాధ్యులు

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కుక్టా జేఏసీ, కుక్టా ప్రతినిధులు కోరారు. ఈమేరకు మడికొండలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల మాదిరిగానే యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రావు, కేయూ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, చిర్ర రాజు, మాదాసి కనకయ్య, సాదు రాజేష్, సతీష్, ఫిరోజ్ పాషా, సదాశివ్, మామిడి లింగయ్య, నాగయ్య, శ్రీనివాస్, చందులాల్, పుల్లా రమేష్, మధుకర్‌రావు, సునీత, పాల్గొన్నారు.

చిన్నారి వైద్య చికిత్సకు తోడ్పాటునందిస్తా



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న చీఫ్ విప్

కాజీపేట: చిన్నారి యశస్వికి మెరుగైన వైద్య సహాయం అందేలా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ కాలనీకి చెందిన సర్వేష్ దంపతులు శుక్రవారం చీఫ్ విప్‌ను కలిసి చిన్నారికి సరైన వైద్యం అందక పడుతున్న బాధను వివరించారు. యశస్వి ఆరోగ్య పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్.. వెంటనే ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందేలా చూస్తానన్నారు.

చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్‌కు అభినందన

కాజీపేట రూరల్: బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విఫ్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను కాజీపేట 47వ డివిజన్‌కు చెందిన పార్టీ నాయకులు కాజీపేట చౌరస్తాలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలమొక్క అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మర్యాల కృష్ణ, సిరిల్‌లారెన్స్, మైలారం శంకర్, బండి రాంచందర్, పరిదెల శేఖర్ పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలు



రథయాత్రను ప్రారంభిస్తున్న చీఫ్‌విప్

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మతో కలిసి ప్రత్యేక రథయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. కళాకారుల దేవతామూర్తుల వేషధారణలు, మహిళల కోలాటాలు, యువకుల నృత్యాలతో పురవీధులు హోరెత్తిపోయాయి. కార్యక్రమంలో మిట్టపల్లి రవిందర్, అనగం యాదగిరి, నాగవెల్లి శ్రీధర్, సుంచు అశోక్, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌లో..



మార్కెట్‌లోని అభయాంజనేయ ఆలయం

వరంగల్: హనుమాన్ జయంతి సందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని శ్రీలక్ష్మీ గణపతి సహిత అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో స్వామివారికి ఆదివారం ఉదయం ప్రత్యేక అభిషేకం, పూజలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణ పూజలు ఉంటాయని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఉదయం మహా అన్న ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. వ్యాపారస్తులు, మార్కెట్ సిబ్బంది, రైతులు, గుమాస్తా, దడువాయి, హమాలీ కార్మికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రేపు దత్తక్షేత్రంలో హనుమాన్ జయంతి



హనుమాన్ మూలవిరాట్టు

వరంగల్: ఆంజనేయుడి జయంతి వేడుకలను ములుగురోడ్డులో శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో ఆదివారం వైభవంగా నిర్వహించనున్నట్లు దత్త క్షేత్రం నిర్వాహకులు తెలిపారు. జయంతి సందర్భంగా హనుమత్ హోమం అనంతరం తేనె, పంచామృతాలు, సుగంధ రసాలతో అర్చకులు అభిషేకాలు నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ కళాశాలల్లో చేరండి

విద్యారణ్యపురి: ఇంటర్ విద్య గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరండి అనే కరపత్రాన్ని హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆవిష్కరించారు. హనుమకొండలోని స్వగృహంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుగా ఉన్న ప్రభుత్వ విద్యను గుణాత్మకంగా అమలుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 1400 గురుకుల కళాశాలల్లో గుణాత్మక విద్య ఉచితంగా అందుబాటులోకి వచ్చిందని వివరించారు. అధ్యాపకులు నిబద్ధతతో విద్యార్థులకు హృదయం అంకితం చేసేలా బోధిస్తూ శ్రమిస్తే ప్రభుత్వ సంస్థలు వర్ధిల్లుతాయని చెప్పారు. ఇంటర్ విద్య గెజిటెడ్ అధికారుల సంఘం నేత అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఇంటర్ విద్యకు మౌలిక సదుపాయాలు కల్పించి జీవం పోసినవారు కడియం శ్రీహరి అని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపక సంఘం నేత కొప్పిశెట్టి సురేష్, బాధ్యులు శ్రీధర్, సుధీర్, బాలునాయక్, కవిత, అధ్యాపక సంఘం నేతలు సురేష్, వస్కుల శ్రీనివాస్, గణేష్, అనిల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



ఆలయ పునఃప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. నగరంలోని 56వ డివిజన్ టీఎన్జీవోస్ కాలనీలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన పోచమ్మ ఆలయ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మణీంధర్‌నాథ్, టీఎన్జీవోస్ కాలనీ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, జవహర్‌కాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయ శిఖర కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం

హసన్‌పర్తి: హసన్‌పర్తికి చెందిన విద్యార్థి మేకల హర్షిణి (ఎంబీబీఎస్, ఉస్మానియా)కి అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.30వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఈమేరకు హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లో శుక్రవారం జరిగిన కార్యకమంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆర్థిక సాయం అందజేసి హర్షిణిని సన్మానించారు. కాగా, నాలుగేళ్లుగా హర్షిణి చదువుకు అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ చేయూతనిస్తూ వస్తోంది. ఇటీవల వెలువడిన ఫైనల్ ఇయర్ ఫలితాల్లో హర్షిణి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బోడ యుగంధర్, పుట్ట రవి, ఆరెపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు



ఖిలావరంగల్: వరంగల్ శాంతినగర్‌లోని కేవీఎస్ అపార్ట్‌మెంట్‌లో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.51,360 నగదుతో పాటు 5బైక్‌లు, 5మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మూగ భాస్కర్, నూనె రాజు, గిరిదాసు జయప్రకాష్, మంచు బాబురావు, మహ్మద్ అబ్దుల్ సత్తార్‌పై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్‌రావు, జనార్దన్‌రెడ్డి తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం కేసును మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు అప్పగించినట్లు వివరించారు. ఈ దాడుల్లో ఎస్సైలు వడ్డెపల్లి లవన్‌కుమార్, శరత్‌కుమార్, నిస్సార్‌పాషా పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే స్టేషన్‌లో అనారోగ్యంతో వ్యక్తి మృతి

కాజీపేట రూరల్: అనారోగ్య సమస్యలో కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. కాజీపేట జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ కె.దయాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన బత్తుల శ్రీనివాసరావు (51) నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నడికుడిలో ఉంటున్న తన అక్క వద్దకు వెళ్లొస్తానని ఘట్‌కేసర్ నుంచి కాజీపేట వైపు వెళ్లే రైలు ఎక్కాడు. అనారోగ్యం వలన కాజీపేటలో దిగి ప్లాట్‌ఫాం గద్దెపై పడుకొని మృతి చెందాడు. శ్రీనివాసరావు మృతదేహానికి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దయాసాగర్ తెలిపారు.

గోపాలపురంలో చోరీ

హసన్‌పర్తి: నగరంలోని 56వ డివిజన్‌లో చోరీ జరిగింది. ఓ శుభకార్యానికి వెళ్లగా ఇంటిలోని బంగారు నగలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. నగరంలోని గోపాలపురం పోలీస్‌కాలనీ –6కు చెందిన తుమ్మ మనోజ్‌రెడ్డి దంపతులు శుక్రవారం శుభకార్యానికి వెళ్లారు. ఇంటికి వచ్చే చూసే సరికి తాళాలు ధ్వంసం చేసి ఉన్నాయి. బీరువా పగుళ్లగొట్టి అందులోని 16 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఓరుగల్లు అంబేడ్కర్.. బొమ్మల కట్టయ్య



కాజీపేట జంక్షన్‌లో కట్టయ్యకు నివాళులర్పిస్తున్న రైల్వే జేఏసీ నేతలు, రైల్వే కార్మికులు

కాజీపేట రూరల్: ఒకవైపు రైల్వే ఉద్యోగం చేస్తూ మరోవైపు దళితులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన ఓరుగల్లు అంబేడ్కర్‌గా పేరుగాంచిన దివంగత బొమ్మల కట్టయ్య సేవలు శ్లాఘనీయమని రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు, రైల్వే రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రపు సుధాకర్‌రావు కొనియాడారు. నర్సింగరావు అధ్యక్షతన బొమ్మల కట్టయ్య ద్వితీయ వర్ధంతిని కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ ఆవిర్భావం నుంచి ప్రతీపోరాటంలో తమతో కలిసి కట్టయ్య పనిచేశారని గుర్తుచేశారు. కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, డివిజన్, పిట్‌లైన్ల నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలు మరువలేవని అన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.సారయ్య, జిట్టా రాజలింగం, బి.మాధవరావు, సింగారపు రవికుమార్, తరాల ప్రదీప్, కేవీ.రావు, డి.రవీందర్, శ్రీనుబాబు, హెబ్బెజర్, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

హన్మకొండ: సీబీఎస్‌ఈ ఫలితాల్లో హనుమకొండ హౌసింగ్ బోర్డు కాలనీలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ జి.మత్యాస్ రెడ్డి తెలిపారు. 60శాతం మంది 90శాతం పైగా మార్కులు సాధించారని వివరించారు. సీబీఎస్‌ఈ పదవ తరగతిలో వి.ప్రద్యుమ్న రెడ్డి 96శాతం, జె.అరవింద్ 94శాతం, కె.సిద్దార్థ్ 93శాతం మార్కులు, సీబీఎస్‌ఈ 12లో హార్థిక్ బట్వాల్ 90శాతం, కె.అక్షిత 89శాతం మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు డైరెక్టర్ సునితారెడ్డి, అధ్యాపకులు, తదితరులు అభినందించారు.

జేఎస్ఎం విద్యార్థుల ప్రభంజనం

కాజీపేట అర్బన్: సీబీఎస్‌ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జేఎస్ఎం విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని జేఎస్ఎం స్కూల్ కరస్పాండెంట్ నెమరుగొమ్ముల రమేష్‌రావు తెలిపారు. పాఠశాలకు చెందిన అభిరామ్ 472/500, సామిత్‌రెడ్డి 469, డి.స్నేహజ్ 466 మార్కులు సాధించారని, 15మంది విద్యార్థులు 90 శాతం, 25మంది 80 శాతానికిపైగా మార్కులు సాధించారని వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాళ్లు శ్రీదేవి, శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



అభిరామ్



సామిత్‌రెడ్డి



స్నేహజ్

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కేయూ క్యాంపస్: లైబ్రరీలో సిబ్బంది రక్షణ చర్యలు తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ షమిత కోరారు. అగ్నిప్రమాద సంఘటనలను జరిగినప్పుడు తీసుకోవాల్సిన అగ్నిమాపక చర్యలపై కేయూ సెంట్రల్ లైబ్రరీలో ఉద్యోగులకు విషయ నిపుణులతో శుక్రవారం అవగాహన కల్పించారు. లైబ్రరీలో ఏర్పాటు చేసిన నూతన ఫైర్ ఫైటింగ్ పరికరాలను ఎలా వాడుకోవాలి అనే విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్జెంట్ ప్రొఫెసర్ అంజయ్య, లైబ్రరీ ఇన్‌చార్జ్ డాక్టర్ సుజాత, లైబ్రరీ అసిస్టెంట్ జువేర్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఫైర్ అధికారులు

జేపీఎస్‌ల సమ్మెకు జీటీఏ సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న జీటీఏ బాధ్యులు

విద్యారణ్యపురి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటీఏ) బాధ్యులు డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఏకశిల పార్కు వద్ద జేపీఎస్‌లు చేస్తున్న సమ్మె నిరసన దీక్షలకు శుక్రవారం సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు. జీటీఏ హనుమకొండ అధ్యక్షుడు వెంకటేష్, వరంగల జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కేంద్ర సంఘం బాధ్యులకు సన్మానం

విద్యారణ్యపురి: ఇటీవల ఎన్నికైన కేంద్ర సంఘం నాయకులు నాంపెల్లిలోని టీఎన్‌జీవో భవనంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, బాధ్యులను హనుమకొండ టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా టీఎన్‌జీవోస్ బాధ్యులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికిల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్‌రావు, గోవర్ధన్, కొండల్‌రెడ్డి, శనిగరపు శ్యామ్‌సుందర్, భూక్య రాముహనాయక్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

మనో వికాస కేంద్రంలో అన్నదానం

విద్యారణ్యపురి: 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఎల్‌జీ బ్రాంచి సంస్థ ప్రతినిధులు శుక్రవారం కేక్ కట్‌చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎల్‌జీ వరంగల్ బ్రాంచి మేనేజర్ కోల శ్రీధర్, మార్కెటింగ్ మేనేజర్ సాహిద్ బేగ్, సెల్స్ అండ్ మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

తెరపై ఐపీఎల్ మ్యాచ్‌లు

నయీంనగర్: అభిమానుల కోసం ఉచితంగా ఐపీఎల్ మ్యాచ్‌లను మే 13, 14 తేదీల్లో మధ్యాహ్నం 1.30 నుంచి దేశాయిపేట సీకేఎం కాలేజీలో స్క్రీన్‌పై ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన జాగృతి నాయకులు



రాజీవ్ సాగర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కాశిబుగ్గ: నగరంలోని ఓ వివాహ కార్యక్రమానికి శుక్రవారం హాజరైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్‌ను భారత జాగృతి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి సన్మానించారు. చైర్మన్‌ను కలిసిన వారిలో జాగృతి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కోరబోయిన విజయ్, రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి, వరంగల్ అధ్యక్షుడు పెండ్యాల సోనిబాబు, మేకల రాజేందర్, ఇమ్మడి రాము, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.